జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 06-11-2025 పేజీలు : 10

హుజురాబాద్, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి :


అప్పుచేసి పప్పుకూడు తినవద్దని పెద్దలు చెప్పినప్పటికీ నేటి ఆధునిక కాలంలో అప్పు చెయ్యందే బ్రతుకు బండి సాగే పరిస్థితులు లేకపోవడంతో తప్పు అని తెలిసిన తప్పక అప్పుచేసి అవసరాలను తీర్చుకోక తప్పడం లేదు. పేద, మధ్యతరగతి ప్రజలని టార్గెట్ చేసి మైక్రో ఫైనాన్స్ ల పేరుతో రుణాలు ఇస్తూ వారం, నెల వాయిదాల ప్రకారం వసూలు చేసే కంపెనీలు కోకొల్లలుగా పుట్టుకొచ్చాయి. పేదవారి అవసరా లను ఆసరాగా చేసుకున్న మైక్రో ఫైనాన్స్ (ఎంఎ ఫ్ఐ) (మైక్రోఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్) కంపెనీలు కొంతమంది (సుమారు 10 నుండి 15 మంది) మహిళలను కలుపుకొని గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒక్కో మహిళకు సుమారు 30 నుండి 50 వేల రూపాయల వరకు రుణాలు ఇస్తూ వడ్డీ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపే వాయిదాలు వసూలు చేయాలని ఆర్.బి.ఐ నిబంధనలు ఉన్నప్పటికీ ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు రుణగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 10 నుండి 15 మంది మహిళలతో గ్రూపుగా ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వడంతో ఒక్క మహిళ వాయిదా చెల్లించకపోయిన మిగిలిన మహిళలు అప్పు చెల్లించని వారిపై ఒత్తిడి తెచ్చి మరి వాయిదా చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

మిగతా 10లో...




# మితిమీరుతున్న మైక్రో ఆగడాలు

- అధిక వడ్డీలతో నడ్డి విరుస్తున్న ఫైనాన్స్ కంపెనీలు - వాయిదా చెల్లించాలంటూ వేధింపులు - ఆత్మహత్యలకు పాల్పడుతున్న రుణగ్రస్తులు
- నిబంధనలకు విరుద్ధంగా ఫైనాన్స్ ల నిర్వహణ - పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మైక్రో ఫైనాన్స్ లు - పచ్చని కాపురాల్లో " మైక్రో " చిచ్చు



8 లో..

## కోరుట్ల రెండో వార్డు హాజీపురలో
# కుక్కల బెడద ఉధృతి

- ప్రజల్లో భయాందోళనలు - నిర్లక్ష్యంగా ఉన్న మున్సిపల్ శాఖ



7 లో..

# ప్రతి కార్యకర్తనూ గుండెల్లో దాచుకుంటా..

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

# భగవంతరావునగర్లో విద్యుత్ షార్ట్సర్క్యూట్ తో పత్తి దగ్ధం





**వేములవాడ డిసెంబర్ 5:ప్రజాజ్యోతి:**
వేములవాడ పట్టణం 26వ వార్డ్ భగవంతరావునగర్లో పెరుగు భారతమ్మ గునఇంటిముందు పెట్టిన పత్తి కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పత్తి మొత్తం దగ్ధం అయ్యింది పక్కన ఉన్నా కుటుంబంలవారు వెంటనే వారి బోర్ మోటార్ లనుండి నీరు ఇవ్వగ వడ్ల అనిల్ రాజురి సురేష్, మారవేని గంగయ్య లు మంటలు అరిపివెసి నారు బాధితురాలు భారతమ్మ ఏడుస్తూ 3లక్షలుపత్తి కాలిపోయినట్లు పేర్కొన్నారుదిమంటలు అరిపెందుంకు ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తిగా మంటలు అర్పివెసినారు.బాధితురాలు 3లక్షలు విలువ అయిన పత్తి కలిపోయింది అని ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది.




# కోతి రాంపూర్ లో అంగన్వాడి శుక్రవారం సభ

**- మహిళా శిశు ఆరోగ్యం, హక్కుల పై అవగాహన కార్యక్రమం**



**కరీంనగర్ కలెక్టరేట్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:**
కరీంనగర్ అర్బన్ మండలం కోతిరాంపూర్ సెక్టర్ పరిధిలోని కోతిరాంపూర్ 1వ అంగన్వాడీ కేంద్రంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, పిల్లల పోషణతో పాటు శిశు సంక్షేమంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జరిగిన ఈ సమావేశంలో స్థానిక మహిళలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ, "మహిళల సమస్యలు, ఆరోగ్య సంబంధిత అభ్యర్థనలు, అవసరాలు ఏవైనా శుక్రవారం సభలో నేరుగా తెలియజేయవచ్చు. ప్రభుత్వం, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ టీములు ప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల చాలాసంఖ్యలో సమస్యలు తక్షణమే పరిష్కారం పొందుతున్నాయి" అని తెలిపారు. ప్రతి మహిళ,గర్భిణీ,బాలింతతప్పనిసరిగాశుక్రవారం కార్యక్రమాల కుహాజరు కావాలంటూ సూచించారు.అంగన్వాడీల్లో చిన్నారుల కోసం ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సృజనాత్మకత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి కేంద్రంలో ఏర్పాటు చేసిన షుగర్ బోర్డ్ ద్వారా ఆహారంలో చక్కెర మోతాదులపై అవగాహన కల్పించడముతో పిల్లలు, మహిళల్లో ఆరోగ్య చైతన్యం పెరుగుతోందని తెలిపారు.మెడికల్ ఆఫీసర్ డా. ప్రణవ్ మాట్లాడుతూ, "ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద జిల్లాలోని మహిళలకు సుమారు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇవి లభిస్తున్నందున ప్రతి మహిళ ఈఅవకాశాన్నిఉపయోగించుకోవాలి"అనిసూచించారు.కార్యక్రమంలో ఐసీ డి ఎస్ బి.విజయ, బిసి సతీష్, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, ఐసీపీస్ శాంతా, సి హెచ్ ఎల్ మహేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఏ ఎన్ ఎం. ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ గా అంబటి జోజిరెడ్డి




**కరీంనగర్, డిసెంబర్ 5 ( ప్రజాజ్యోతి):**
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ గురువారం జోజిరెడ్డికి రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలను అప్పగించారు. పార్టీ కార్యక్రమాలను, ప్రజా ఉద్యమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జోజిరెడ్డిపై జాతీయ నాయకత్వం పూర్తి విశ్వాసం ఉంచినట్లు స్పష్టమవుతోంది.?అంబటి జోజిరెడ్డి సుభాష్ చంద్రబోస్ స్థాపించిన, వామపక్ష జాతీయవాద భావజాలంతో ముందుకెళ్తున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.అంబటి జోజిరెడ్డి స్వస్థలం తెలంగాణలోని కరీంనగర్..రాజకీయ నాయకుడిగా, సామాజిక కార్యకర్తగా కొనసాగుతూనే, ఆయన వృత్తిపరంగా వ్యాపారవేత్తగా ఉన్నారు.ఆయన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి (తెలంగాణ ఎన్నికలు 2023లో) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీలో నిలిచారు.?గతంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, ఇప్పుడు రాష్ట్ర కన్వీనర్గా మరింత పెద్ద బాధ్యతను స్వీకరించారు. రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతం, బోస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ఆయన దృష్టి సారించనున్నారు.ఈ సందర్భంగా ? అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ కు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.?జోజిరెడ్డి నాయకత్వంలో ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్రంలో తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత వేగవంతం చేస్తుందని, ప్రజల గొంతుకగా నిలుస్తుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**- కోనేటి నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి**



**కరీంనగర్ కలెక్టరేట్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:**
దేశవ్యాప్తంగా మహిళలపై వివక్ష, హింస పెరుగుతున్న నేపథ్యంలో మహిళా హక్కుల సాధనకై ఐక్య ఉద్యమాలు అవసరమని ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి అన్నారు. హైదరాబాద్లో జరగబోయే ఐద్వా 14వ జాతీయ మహాసభలకు పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ టౌన్లో పలు వార్డులలో ప్రచార క్యాంపెయిన్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాగమణి మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో మహిళలను వాడుకుంటూ అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారు. మహిళలపై ఆగాయిత్యాలు పెరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు" అని విమర్శించారు. మహిళల రక్షణ కోసం ఫాస్ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు శీఘ్ర శిక్షలు విధించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా ఐద్వా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి చేని రోజ లక్ష్మి, రజిని, మానస, సావిత్రి, రాజేశ్వరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# తొగురు మామిడికుంటలో "శుక్రవారం సభ"



**చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మున్సిపల్ పరిధిలోని తొగురుమామిడికుంట అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. ఐసిడిసి సూపర్వైజర్ సంతోషిని మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఐసిపిసి కవిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన గురించి వివరించారు. పిల్లలపై జరిగే అకృత్యాల నివారణపై అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, కోమల, లావణ్య, మల్లీశ్వరి, ఆశ కార్యకర్త పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన సర్టిఫికెట్ల ప్రధానం

**గోదావరిఖని , డిసెంబర్ 5(ప్రజా జ్యోతి):**
గోదావరిఖని జవహర్ నగర్ లోని టి టి సి లో సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ హాజరై12 రోజుల పాటు వాల్వో డంప్ ట్రక్ డ్రైవింగ్ శిక్షణ పొందిన 54మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోషం,సీఎంఓ ఏఐ వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల శ్రీనివాస్,ఎస్ ఓ టు జి ఎం కె.చంద్రశేఖర్,పర్సనల్ మేనేజర్ఎం.రవీందర్ రెడ్డి,సీనియర్ పిఓ జి.హనుమంత్ రావు,వోల్వో ఎస్ ఎస్ సి మేనేజర్ హరి బాబు,టిటిసి మేనేజర్ ఎం.అశోక్ రావు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ**




**ముస్తాబాద్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, ముస్తాబాద్ లోని రైతు వేదికలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హాజరై ఎన్నికల నిర్వహణ, వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. పీపీటీ ప్రదర్శన ఇచ్చి ప్రతి అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎస్ ఈ సీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపాయాలు తనిఖీ చేయాలని, సంబంధిత ఎంపీడీఓలు, అధికారులతో ఆ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. అనంతరం లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు.

## రైతులు తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలి

**-గుజ్జులపల్లిలో ప్రపంచ నేల దినోత్సవ వేడుకలు**

**సైదాపూర్ డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):** రైతులు తప్పకుండా సార పరీక్షలు చేయించుకోవాలని, సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడి సాధించవచ్చని రామారావు తెలిపారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గుజ్జులపల్లె గ్రామ రైతులకు, స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ - ఇండియా (బీసీఐ), ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గుజ్జుల పల్లె గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ నేల ఆరోగ్యం పెంచుకోనుటకు నేలలో సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు, మిక్స్ క్రాప్స్ , వర్మీ కంపోస్ట్, పశువుల గొర్ల మందలు పెట్టుకోవాలన్నారు. తద్వారా నేల యొక్క ఆరోగ్య స్థితి మెరుగు పడుతుందని, మెరుగుపడి నేలలో నీటిని నిలుపుకునే శక్తి పెరుగుతుందని రైతులు తప్పనిసరిగా ప్రతి మూడు పంటలకు ఒకసారి లేదా కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేసుకొని వచ్చిన ఫలితాల ఆధారంగా సూచించిన మోతాదులలోనే సేంద్రియ, రసాయన ఎరువులు వేసుకొని పంటలు పండించుకోవాలని తెలిపారు. నేల కోతను అరికట్టుటకు వాళ్ళకు అడ్డంగా దున్నుకోవాలని గట్ల వెంబడి మొక్కలు నాటుకోవాలని తెలపడం జరిగింది. అత్యంత విషపూరితమైన రసాయనే ఎరువులు పురుగుమందులను నిషేధించి సాంప్రదాయ భౌతిక యాంత్రిక జీవన ఎరువులను వాడుకోవాలని జీవవైవిధ్యాన్ని పెంపొందించి పర్యావరణాన్ని కాపాడాలని తెల్పడం జరిగింది. రైతులు కూడా నేల ఆరోగ్యం కాపాడుటకు సేంద్రియ ఎరువులను వాడుతామని రాబోయే తరాలకు మంచి ఆరోగ్యమైన నేలను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, మమత, రజిత ,సోనీ, తిరుపతి, రాజులు, స్కూల్ హెడ్మాస్టర్ టీచర్స్ విద్యార్థులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వలస కూలీల పిల్లలను గుర్తించండి

**ప్రతి ఒక్కరిని పాఠశాలలోచేర్పించాలి-ఇటుక బట్టీల యజమానులు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 5( ప్రజా జ్యోతి ):** జిల్లావ్యాప్తంగా వలస కూలీలు, కార్మికుల పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ఇటుక బట్టీలు, పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా వలస కూలీలు ఎక్కువగా పనిచేసే చోటే వర్క్ సైట్ స్కూళ్లు ప్రారంభిస్తారని తెలిపారు. కానీ పిల్లలకు పాఠశాల వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు సమీపంగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక తరగతిలో బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఈ బడిలో చేర్పించాలని ఆదేశించారు. వారికి పోషకాహారం, దుస్తులు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యజమానులు వారి సొంతంగా పిల్లలకి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. గత ఏడాది సుమారు 500 మంది వలస కూలీల పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించి విద్య అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది మరింత శ్రద్ధతో ప్రత్యేక పాఠశాలలపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రత్యేక పాఠశాలల్లో చేరిన వలస కార్మికుల పిల్లలకి ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఎక్కడికి వెళ్ళినా చదువుకునే ఉత్సాహం ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ఇప్పటికే 185 మంది పిల్లలను గుర్తించినట్లు విద్యాధికారులు తెలిపారు. **పదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలి:** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మండల విద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పదవ తరగతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రత్యేక అధికారులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్ లను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. మండల విద్యాధికారులు వారానికి రెండు సార్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 20 మంది పిల్లల నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని వాటిని విధిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. స్నేహిత ఫిర్యాదుల పెట్టెలను ప్రతి పాఠశాలలో తప్పక నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.




## జూనియర్ కాలేజీ విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సు

**ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ మొదలగు వాటిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అని ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు 1930కి కాల్ చేయాలని 'ప్రాడ్కు పులిస్టాఫ్' పెట్టాలని సైబర్ సెల్ ఇంచార్జ్ ఆర్.ఎస్.ఐ జునైద్ గారు అన్నారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం12.00లకు యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో " సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ్ పోస్టర్లు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. యెల్లారెడ్డిపేట సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ అనవసర కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని , తెలియనివారికి ఓటిపిలు చెప్పవద్దని, అపరిచితుల పట్ల జాగ్రత్త వహించాలి అన్నారు. విద్యార్థులు సన్మార్గంలో చక్కగా చదివి ఉన్నతంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇంచార్జీ జునైద్ , కళాశాల ఇంచార్జీ వాసరవేణి పర్శరాములు, అధ్యాపకులు బుట్ట కవిత, జాతోతు శ్రీనివాస్, వెల్గండి సొమ్ము, అగోలం గౌతమి బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, ఎం.డి తాజోద్దీన్, షాహిన సుల్తానా, కానిస్టేబుల్స్ అభిషేక్ , విజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామ సర్పంచ్ గా తాటిపెల్లి బాబు నామినేషన్ దాఖలు

**ముస్తాబాద్, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి ):** మన తెలంగాణ ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా బలపరిచిన అభ్యర్థి తాటి పెల్లి బాబు నామినేషన్ వేయుట కొరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో గ్రామస్తుల తో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తాటి పెల్లి బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామపంచాయతీ ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ గా నేను పోటీ చేస్తున్నాను గ్రామ అభివృద్ధికై పాటుపడతానని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బస్సులో ప్రయనికుని వద్ద నుండి డబ్బుల బ్యాగును దొంగిలించిన దొంగ అరెస్ట్ రిమాండ్

**-నిందుతుని వద్ద 3,92,500/-రూపాయలు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి ):** వేములవాడకు చెందిన నార్ల శ్రీనివాస్ హైదరాబాదులోని హెూల్సేల్ దుకాణాలకు చెల్లించాల్సిన 3,97,500/- రూ. నగదుతో పాటు తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, హెల్త్ కార్డు, ప్రెస్ అక్రిడేషన్ కార్డు, బస్ పాస్, రెండు చెక్కులు ఉన్న పర్సును క్యాష్ బ్యాగ్‌లో ఉంచుకొని డిసెంబర్ 3న ఉదయం 11:40 గంటలకు వేములవాడ బస్టాండ్ వద్ద బస్సులో ఎక్కారు. లాస్ట్ సీట్ కింద బ్యాగ్ ఉంచి కూర్చున్న ఆయన కొద్దిసేపటికి ముందు సీటుకు మారి కూర్చొన్నారు.12:15 గంటలకు తంగళ్ళపల్లి వద్దకు చేరుకునే సరికి వెనుక సీటుకు వెళ్లి చూసినప్పుడు బ్యాగ్ కనిపించకపోవడంతో కండక్టర్‌ను విచారించగా, సిరిసిల్ల వద్ద ఒక వ్యక్తి బస్సు దిగినట్టు చెప్పారు. దీంతో శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని పోలీస్ సిబ్బంది వెంటనే రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి వేములవాడ నుండి సిరిసిల్ల వరకు ఉన్న అన్ని సి సి టీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని వేములవాడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన బండారి బాలరాజు గా గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకుని శుక్రవారంవిచారించగా నిందితుడు తాను వేములవాడలోనే సిద్దిపేట్ బస్సులో ఎక్కి వెనుక సీటులో కూర్చున్నట్లు, పిర్యాది తన పక్కనే బ్యాగ్‌ను సీట్ కింద పెట్టినట్లు గమనించి అవకాశం దొరికినప్పుడు బ్యాగ్‌లో ఉన్న డబ్బులను చూసి దొంగతనం చేయాలని భావించి, సిద్దిపేట్ టికెట్ తీసుకున్నప్పటికీ చంద్రంపేట్ వద్ద దిగానని ఒప్పుకున్నాడు.పోలీసులు నిందితుడి వద్ద నుండి మొత్తం నగదును రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. బస్సులలో ప్రయాణించేటప్పుడు చుట్టూ ప్రక్కల ఉన్న వారిని గమనించి విలువైన వస్తువులు, నగలు మరియు డబ్బులు ఉన్న బ్యాగులను వారి యొక్క చేతిలోనే పట్టుకొని జాగ్రత్తగా ఉండాలని, ఇతరులు ఏమైనా తును బండారాలు గని వాటర్ గాని ఇస్తే తీసుకోకుడదని తెలిపినారు.

## చెక్ డ్యాం పేల్చి వేత పై ఉన్నత స్థాయి విచారణ జరపాలి

**ఘటన స్థలాన్ని పరిశీలించిన నిజ నిర్ధారణ కమిటీ**

**జమ్మికుంట, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలంలోని తనుగుల చెక్ డ్యామ్ పేల్చివేత పై ఉన్నత స్థాయి విచారణ జరపాలని నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో గల చెక్ డ్యామ్ ను నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానేరు నదిపై వరుస చెక్ డ్యాముల నిర్మాణంతో అక్రమ ఇసుక రవాణాకు ఆటంకం తలెత్తడం వల్ల నీటి నిలువలను తొలగించి అక్రమ ఇసుక రవాణాకు యదేచ్ఛగా కొనసాగించేందుకు ఈ చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సాగునీటి శాఖ అధికారులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ కేసులు నమోదు చేయకుండా విచారణ చేపట్టకపోవడం వెనక రాష్ట్రస్థాయిలో పలుకుబడి కలిగిన నాయకుల హస్తం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ



పరిశీలనలో తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రకాష్, నిజనిర్ధారణ కమిటీ సభ్యులు సీతారామారావు ,రాఘవరెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీధర్ రావు పిట్టల రవీందర్ ,ఏరోజు శ్రీనివాస్, విజయనంద్, బుచ్చన్న ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజా జ్యోతి), డిసెంబర్-05:** నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డిసెంబర్ 6న పిఓ, ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీలు అందుబాటులో ఉండాలి

**అదనపు కలెక్టర్ గద్దం నరేష్**

**కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, లారీల కాంట్రాక్టర్లతో సమావేశం**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 05 (ప్రజా జ్యోతి):** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ గద్దం నరేష్ ఆదేశించారు. బోయినపల్లి, కోనరావుపేట మండలాలకు చెందిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, లారీల కాంట్రాక్టర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు, నిలువల పై ఆరా తీశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గద్దం నరేష్ మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంట వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు లారీల కొరత లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విదేశాలలో ఉన్నత విద్య చదివేందుకు అవగాహన తరగతులు

**-బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం.రవికుమార్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), డిసెంబర్ -5:** కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్స్ లో (ఐఈఎల్ టీఎస్) ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్ ట్రైనింగ్ క్లాసులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్. రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విదేశాలలో ఉన్నత విద్య చదివేందుకు స్కాలర్ షిప్ లు పొందటానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ తరగతులకు హాజరయ్యేందుకు ఆసక్తి ఉన్న ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన డిగ్రీ పూర్తయిన విద్యార్థిని ,విద్యార్థులు డిసెంబర్ 21వరకు టీజీ బీసీ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ ద్వారా అప్లై చేసుకోవాలని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 040-24071178, 0878-2268686 ఆఫీస్ వేళలో సంప్రదించాలని డైరెక్టర్.ఎం.రవికుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించాలని ఖని లో భారీ ర్యాలీ

**గోదావరిఖని , డిసెంబర్ 5(ప్రజా జ్యోతి):** ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ట్రాక్టర్ అసోసియేషన్ గోదావరిఖనిలో భారీ ర్యాలీ నిర్వహించింది. శుక్రవారం స్థానిక ఆర్.సి.ఓ క్లబ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి గాంధీనగర్ డి జంక్షన్ మీదుగా ఎఫ్సిఐ క్రాస్ రోడ్ ఎన్ టి పి సి,బి పవర్ హౌస్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల అసత్య ఆరోపణలతో ఉచిత పాలసీ తీసివేశారనిఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత పాలసీ తీసివేయడం వల్ల తమ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉచిత ఇసుక పాలసీ రద్దుతో ఆర్థికంగా నష్టపోతున్నామని,పాలసీ పునరుద్ధరణ చేయకపోతే జీవనం కష్టమైపోతుందని వాపోయారు.ఉచిత ఇసుక పాలసీ పునరుద్ధరించే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో గోదావరిఖని టాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమ్మెత్తల దేవేందర్ రెడ్డి,ధరణి వేణుగోపాల్,మేకల పోషం,ఆరేపల్లి హరీష్,గొడుగు శ్రీనివాస్,మంతెన శివకుమార్,చందుపట్ల సుధాకర్ రెడ్డి,పోతరాజు అంజయ్య,రామగుండం అధ్యక్షులు ధారంగుల కుమార్, సబ్బు శంకర్,కుందనపల్లి అధ్యక్షులు సంపత్ చౌదరి,మేకల రవి,శీను పాల్గొన్నారు.



## ముస్తాబాద్ సర్పంచ్ అభ్యర్థిగా కొండ శ్రీనివాస్ గౌడ్ నామినేషన్

**ముస్తాబాద్,డిసెంబర్5(ప్రజాజ్యోతి ):**పట్టణ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కొండ శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ వేయుట గ్రామస్తులు కుల బంధువులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పట్టణ అభివృద్ధిలో తన వంతు సహకారం అందిస్తూ. అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని నన్ను సర్పంచ్ గా గెలిపించాలని ముస్తాబాద్ పట్టణ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దుష్ప్రచారాలు వ్యాప్తి చేయవద్దు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న దుష్ప్రచారాలపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**మంథని/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి): డిసెంబర్-05:** సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్నట్లు పంచాయతీ ఎన్నికలకు సంబంధించి హైకోర్టు నుంచి ఎటువంటి ఆదేశాలు తనకు అందలేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల విషయం లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు దుష్ప్రచారాలు సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తున్నారని దీనిని నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. పెద్దంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి చింతపట్ల సుహాసిని దాఖలు చేసిన నామినేషన్ ను తిరస్కరించిన, కలెక్టర్ మరియు ఎలక్షన్ అధికారులపైన తెలంగాణ హై కోర్టు ను ఆశ్రయించగా, వాదనలు విన్న గౌరవ హై కోర్టు నామినేషన్ ను అనుమతించమని తనను ఆదేశించిందని తప్పుడు వార్తలు వస్తున్నాయని హైకోర్టు నుంచి ఇప్పటివరకు తనకు ఎటువంటి ఆదేశాలు అందలేదని కలెక్టర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో నేడు పర్యటించడం జరిగిందని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎటువంటి కోర్టు ప్రొసీడింగ్స్ కు హాజరు కాలేదని, జిల్లా కలెక్టర్ , పంచాయతీ ఎన్నికల విషయంలో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేసే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎవరు తప్పుడు వార్తలు వ్యాప్తి చేయవద్దని పేర్కొన్నారు.



## సిరిసేడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా శ్యామల నామినేషన్ దాఖలు

**జమ్మికుంట, డిసెంబర్ 05 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ సర్పంచ్ పదవికి రేనుకుంట్ల శ్యామల - కుమార్ శుక్రవారం జోడు సంపత్ బలపర్చగా నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పాల్గొని శ్యామల కు తమ మద్దతు ప్రకటించారు. నామినేషన్ కార్యక్రమం ఊరంతా ఉత్తేజభరితంగా సాగింది. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ... "నా గ్రామ అభివృద్ధే నా లక్ష్యం. తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, మహిళా సంక్షేమం, రైతుల కోసం మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో నిబద్ధతతో పని చేస్తాను" అని తెలిపారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు శ్యామల అభ్యర్థిత్వం పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ విజయ ఆశీస్సులు అందించారు. నామినేషన్ సమయంలో ఎలాంటి ఆటంకం లేకుండా ఎన్నిక అధికారులు ప్రక్రియను పూర్తి చేశారు..



# సర్పంచ్ ఎన్నికలలో సోషల్ మీడియా హవా

**- అభ్యర్థుల ఫోకస్ సోషల్ మీడియా పైనే - పోటా పోటీ పోస్టుల పోరు**

**- బయట అంతగా కనిపించని ప్రచార జోరు - డిజిటల్ రంగంలో నూతన పోరు**






**రామడుగు,నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** గ్రామాలలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల వేళ ప్రచార పద్ధతుల్లో పెద్ద మార్పు కనిపిస్తోంది. ఈసారి అభ్యర్థులు సంప్రదాయ పద్ధతులతో పాటు సోషల్ మీడియా వేదికలను ప్రధాన ఆయుధంగా మలుచుకున్నారు. గ్రామాల్లో ఓటర్లకు చేరుకోవడంలో డిజిటల్ ప్రచారం వేగం, వ్యాప్తి కీలక పాత్ర పోషిస్తున్నందున అభ్యర్థులు తమ టీములతో కలిసి ప్రత్యేకంగా ఆన్‌లైన్ క్యాంపెయిన్ పై దృష్టి సారించారు. **- వాట్సాప్ గ్రూపులు - ప్రచారానికి ప్రధాన కేంద్రం:**ప్రతి గ్రామంలో దాదాపు ప్రతి వాడకు ఒక వాట్సాప్ గ్రూప్ ఉండడంతో,అభ్యర్థుల టీములు ఓటర్లకు సందేశాలు,చిన్న వీడియోలు,అభ్యర్థుల సేవలు, భవిష్యత్ కార్యక్రమాలు పంపుతూ ప్రచారం చేస్తున్నారు.ఒకేసారి వందల మందికి సమాచారం చేరవేయగలిగిన కారణంగా ఇది అత్యంత వాడుకలో ఉన్న ప్లాట్‌ఫారంగా మారింది. **- రీల్స్, షార్ట్ వీడియోలకు డిమాండ్:**ప్రచారం అంటే పెద్ద పెద్ద ప్రసంగాలు అన్న రోజులు పోయాయి.ఇప్పుడు 15%-%30 సెకన్ల షార్ట్ వీడియోలు ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. రోడ్డు పనులు, కుంటల శుభ్రత, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై చిన్న రీల్స్ రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. యువత ఈ వీడియోలను విస్తృతంగా షేర్ చేయడంతో ప్రచారం బాగా విస్తరిస్తోంది. **- ఇతర అభ్యర్థులపై విమర్శలకు కూడా వేదిక:**కొన్ని చోట్ల సోషల్ మీడియాలో ప్రత్యర్థిపై విమర్శాత్మక పోస్టులు, ఫేక్ ప్రచారం కూడా విస్తరిస్తూ ఉండటంతో అధికారులు పర్యవేక్షణను పెంచారు. తప్పుడు సమాచారాన్ని అప్‌లోడ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారులు హెచ్చరించారు. **- డిజిటల్ ప్రచారంతో గ్రామ పాలిటిక్స్‌కి కొత్త రంగు:**సాంప్రదాయ డోర్ టు డోర్ క్యాంపెయిన్, మోటార్ బైక్ ర్యాలీలతో పాటు డిజిటల్ ప్రచారం కీలక స్థానాన్ని సంపాదించింది. ముఖ్యంగా యువ ఓటర్లను ఆకట్టుకోవడంలో సోషల్ మీడియా శక్తి అభ్యర్థులకు కొత్త ఆశగా మారింది.ఇలా గ్రామీణ సర్పంచ్ ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రచారం కొత్త తరహా రాజకీయ సంస్కృతిని తెస్తూ, ప్రచార పోటీలో నూతన యుగానికి నాంది పలుకుతోంది.

# విజయవంతంగా జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమం

**-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్-81మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు**

**-మెగా జాబ్ మేళాలో పాల్గొన్న 16 ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), డిసెంబర్-05:** టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శుక్రవారం పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా భారీ స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.ఈ సందర్భంగా లిజిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ,లినిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేకత ఏర్పాటు చేసారని, ముందస్తుగానే ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు జాబ్ మేళా నిర్వహణపై సమాచారం అందించడంతో మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెగా జాబ్ మేళా కు హాజరై అయ్యారని తెలిపారు.వివిధ కంపెనీలు , నిరుద్యోగ యువతీ, యువకుల నైపుణ్యాలు విద్యా అర్హతలను పరిశీలించి 81మందికి సెలెక్ట్ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు.పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ లో వివిధ



కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు.పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి అధికారి సూచించారు.వివిధ కంపెనీల నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజనల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం శివాలయం లో అన్నప్రసాద వితరణ

**జమ్మికుంట,డిసెంబరు05( ప్రజాజ్యోతి ) :**
జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మలగుడి లో క్రీస్తు శేషులు కాసర్ల రమాదేవి జ్ఞాపకార్థం కుమారుడు కాసర్ల ప్రవీణ్ కుమార్ అన్న ప్రసాద వితరణ చేశారు.ఈసందర్భంగా విద్యార్థి సంఘ నాయకుడు కాసర్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... తన అమ్మ రమాదేవి అనారోగ్యంతో మృతి చెందినదని రెండు సంవత్సరాలు గడిచిన సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు.. ఎవరికీ అమ్మ లేని లోటు బాధలు రాకూడదని ఆ దేవుడిని వేడుకొని, భవిష్యత్తులో అమ్మ పేరుమీద



జ్ఞాపకార్థం తో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

# వాలంటీర్ల సేవలు సమాజానికి ప్రేరణ

**రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక నాయకులు**

**ఎన్టిపిసి,,(ప్రజాజ్యోతి) డిసెంబర్ 5:**
వాలంటీర్ల సేవలు సమాజానికి ప్రేరణ అని రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శుక్రవారం రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలోప్రపంచ వాలంటీర్స్ డే వేడుకలు ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సేవాస్ఫూర్తిని ప్రతిబింబించే వాలంటీర్ల సేవలను స్మరించుకుంటూ కేక్ కట్ చేసి పరస్పరం శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంస్థల ప్రతినిధులు వాలంటీర్లు వివిధ రంగాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజంలో మార్పు తీసుకొచ్చే ప్రాముఖ్యత వాలంటీర్లదేనని, వారి సేవా మనోభావం సమాజానికి ఆదర్శమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలోసమత ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్,ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఐత శివకుమార్, నాగరాజు,శ్రీ భగవతి యూత్ అధ్యక్షులు కంకటి రవి



గౌడ్,కోశాధికారి బుద్ద సతీష్,తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, కొండు రమాదేవి, కట్కూరి శాంతి, సీతారామ సేవా సమితి నుండి కంది సుజాత, ఇమ్మడి శారద, కంపెల సుశీల,శివాని స్వచ్ఛంద సంస్థ నుండి మందల రమాదేవి,శ్రీ సరస్వతి మహిళా మండలి నుండి బోగే లత తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ స్థానంలో ప్రచారంలో దూసుకుపోతున్న దళిత సర్పంచ్ అభ్యర్థి

**దాసరి నరేందర్.కాల్వ శ్రీరాంపూర్. డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. చిన్నరాతుపల్లి గ్రామం .రిజర్వేషన్లు జనరల్ స్థానం కావడంతో .నలుగురి మధ్య పోటీ ఉన్నప్పటికీ .మాల దళిత కులానికి చెందిన దాసరి నరేందర్ .బరిలో నిలిచి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గతంలో ఆయన తల్లి దాసరి నవలోక. సర్పంచిగా చేసిన సేవతోపాటు. కులం యూత్ గ్రామస్తులు ఆదరిస్తున్నట్లు ప్రచారం ద్వారా తెలుస్తుంది. ఈయన ఇల్లు .ఇల్లు. తిరుగుతూ .ఓటర్లను .కలుస్తూ నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని



ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు. నన్ను గెలిపిస్తే. అభివృద్ధి అంటే ఏంటిదో చేసి చూపిస్తానని గ్రామస్తులకు హామీ ఇస్తున్నారు.

# ఎన్నికల విధుల్లో నిబంధనలు అనుసరించాలి

**అదనపు కలెక్టర్ రాజగౌడ్**

**మల్లాపూర్ డిసెంబర్ 05,ప్రజాజ్యోతి:**
మల్లాపూర్ మండలంలో శుక్రవారం పీఓల కోసం నిర్వహించిన ఎలెక్షన్ ట్రైనింగ్ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా నిబంధనలకు లోబడి నిర్వహించడం పీఓల ప్రధాన బాధ్యత అని ఆయన సూచించారు.ట్రైనింగ్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక మార్గదర్శకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శ్రీకాంత్, ఎంపీఓ జగదీష్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ రాజకీయాల్లో ఉంగరం గుర్తు గెలుపు శంఖారావం

**- గోపిడి శ్రీనివాస్ రెడ్డి వైపు ప్రజల ఆశలు,ఆశీర్వాదాలు**

**మల్లాపూర్ డిసెంబర్ 05,ప్రజాజ్యోతి:**
మల్లాపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల హోరు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి.ప్రజల మనసు మాత్రం ఒకే దిశగా ప్రవహిస్తోంది.ఏ నూట విన్న ఉంగరం గుర్తు ఈసారి గెలుపు ఖాయం అన్న మాట గ్రామం నలుమూలలా వినిపిస్తోంది.నినాదాలు, ప్రచార శబ్దాలు ఒకవైపు వినిపిస్తున్నా..ప్రజల హృదయ స్పందన మాత్రం గోపిడి శ్రీనివాస్ రెడ్డి పైనే ఆగిపోతోంది.అధికారంలో లేకున్నా గ్రామానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేస్తూ,ప్రజల అండదండలతో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా శ్రీనివాస్ రెడ్డి పేరు ప్రజల గుండెల్లో పాతుకుపోయింది.ఎక్కడ చూసినా ఆయన గురించి చెప్పే మాటల్లో కృతజ్ఞతతో పాటు విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోంది.మన పని చేసే వ్యక్తి,మన సమస్యలు అర్థం చేసుకునే మనిషి అతను అని గ్రామస్తులు బహిరంగంగానే చెబుతున్నారు.యువత నుంచి భారీ ఆదరణ, మహిళల్లో స్పష్టమైన మద్దతు,పెద్దల్లో నమ్మకం.. ఇవన్నీ కలిసి ఈసారి సర్పంచ్ పీఠం ఉంగరం గుర్తు వైపే మొగ్గుచూపుతున్నాయి.గ్రామ ప్రజల నాడి తెలుసుకున్న వ్యక్తిగా,అభివృద్ధే లక్ష్యంగా



ముందడుగు వేసే నాయకుడిగా గోపిడి శ్రీనివాస్ రెడ్డి స్పష్టమైన ముందంజలో ఉన్నారు అని గ్రామ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది.ప్రజల ఆశలు, ప్రజల మన్ననలు,గెలుపు ఖాయంగా యువత చేస్తున్న ప్రచారం,ఈ చిత్రాన్ని మొత్తం చూస్తే మల్లాపూర్ సర్పంచ్ కుర్చీ ఈసారి గోపిడి శ్రీనివాస్ రెడ్డిదేనన్నది ప్రజాభిప్రాయం.

## వారసంతలో సర్పంచ్ అభ్యర్థి రమేష్ ప్రచారం



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వారసంతలో శ్రీరాంపూర్ సర్పంచ్ అభ్యర్థి బంగారు రమేష్ శుక్రవారం రోజున ప్రచారాన్ని నిర్వహించారు సంతకు వచ్చిన ప్రజలకు తమ ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని కోరుతున్నాడు ఈయన వెంట మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ తదితరులు ఉన్నారు.

## గోదావరిఖనిలో ఆకస్మిక వాహన తనిఖీలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , డిసెంబర్ 5:**
బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాల పరిరక్షణకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కఠిన చర్యలు చేపట్టింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా ముందస్తు చర్యలలో భాగంగా గోదావరిఖని వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు.ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్, రమేష్నగర్, తిలక్నగర్ 5 ఇంక్లైన్, అడ్డగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్టాండ్తో పాటు ప్రధాన జంక్షన్లలో కఠిన నిఘా కొనసాగింది. ప్రతి వాహనాన్ని పూర్తిగా పరిశీలిస్తూ, ప్రయాణికుల వివరాలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు.అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను ప్రత్యేకంగా సోదాలు చేసి రికార్డు నమోదు చేశారు. ముఖ్యంగా మసీదులు, సున్నిత ప్రాంతాలు, కాలనీల వద్ద అదనపు నిఘా ఏర్పాటు చేసినట్లు సమాచారం."ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడమే మా లక్ష్యం. శాంతి భద్రత పరిరక్షణ కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నాం" అని ఇన్స్పెక్టర్లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ తెలిపారు. తనిఖీలలో ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాల్గొన్నారు..

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**వేములవాడ డిసెంబర్ 5:ప్రజాజ్యోతి:**
వేములవాడ పట్టణానికి చెందిన కూరగాయల అనిత అనారోగ్య సమస్యల




వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు టౌన్ 3 సెక్షన్ విద్యుత్ సరఫరా నిలిపివేత



**జగిత్యాల టౌన్ , డిసెంబర్05, ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణము లో 11 కేవి గాంధీనగర్ ఫీడార్ పై చెట్ల కొమ్మల తీసివేసే కారణముగా ఈ క్రింది ఏరియాలలో నేడు 2025 డిసెంబర్06 శనివారం రోజున తీన్ కని చౌరస్తా,పెద్ద మసీదు, కటికే వాడ ,మంచి నీళ్ళ బావి,ఇస్లాం పుర, గాంధీనగర్, తెనుగువాడ,దగ్గులమ్మ గుడి,ఉస్మాన్ పుర,మహబూబ్,రహ్మత్ పుర,జెండా మహిళ,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలాగడ్డ, తులసినగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా లో ఉదయం9:30 గంటల నుండి 11:30 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంది. కావున వినియోగదారులు గమనించి సహకరించ గలరు అని కె . గంగారం డివిజనల్ ఇంజినీర్. జగిత్యాల వారు తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు సహరించగలరని కోరారు.

## ఉచిత దహన సంస్కారాల గూర్చి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏ ఓ కి వినతి పత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 05,ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి జగిత్యాల పురపాలక సంఘం ద్వారా ఉచిత దహాన సంస్కారాలు నిర్వహించాలని ఏ ఓ ని కలిసి న భారత్ సురక్ష సమితి నాయకులు తదుపరి వినతి పత్రాన్ని అందజేశారు.నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి మున్సిపల్ ద్వారా ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలి అని కోరారు.జగిత్యాల పట్టణంలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే స్థానిక స్మశాన వాటికలలో దహన సంస్కారాల నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకుంటుంది. స్మశానాలను నిర్వహించే వ్యక్తులు కట్టెలు,ఇతర సామాగ్రి కోసం సుమారు 10వేల నుండి 15వేల వరకు డిమాండ్ చేస్తుండడంతో నిరుపేదలు ఆ ఆర్థిక భారాన్ని మోయలేక మానసిక వేదనకు గురవుతూ ఎన్నోఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్మశానాల నిర్వహణ మున్సిపల్ వారికి అప్పగించి నిరుపేదలకు ఉచితంగా దహన సంస్కారాలు చేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాము అని అన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ లో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించే పథకం అమలులో ఉన్నందున అలాంటి పథకాన్ని జగిత్యాల లో అమలు చేసి నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ చారి, వేముల దేవరాజం నరేందుల శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న ,గాదాసు భూమన్న అను మల్ల భుజంగం,బండారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్తనూ గుండెల్లో దాచుకుంటా

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)పదేళ్ల పాలనలో అవమానాలు ఎదురైనా జెండా వదలకుండా కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో దాచుకుంటాననికాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంశుక్రవారం రోజున జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు.?పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సహా జిల్లా పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.?సాధారణ కార్యకర్తగా, ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమ నేతగా పనిచేసిన తనకు ఈ బాధ్యత లభించిందన్నారు.?దాదాపు 40 వేల మెజారిటీతో గెలిపించిన చొప్పదండి ప్రజలకు పాదాభివందనాలు చేశారు.?టీఆర్ఎస్, బీజేపీ పార్టీల సోషల్ మీడియా దుష్ప్రచారాన్ని కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోనే ఎదుర్కోవడం సాధ్యమవుతుందని అన్నారు.?గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, కానీ తమ ప్రభుత్వం పాత పథకాలతో పాటు కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.?దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఉద్ఘాటించారు.?సి ఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి 55 సీట్లతో గెలిచామని, వచ్చేసారి కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.?పదేళ్ల పాలనలో అవమానాలు ఎదురైనా జెండా వదలకుండా కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని, వారికి సహాయం చేసే బాధ్యత పెద్ద నాయకులందరూ తీసుకుంటారని హామీ ఇచ్చారు.?ప్రభుత్వానికి, గ్రామాలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేసే వ్యక్తులను సర్పంచులుగా గెలిపించిన చోటే గ్రామాభివృద్ధి జరుగుతుందని, కష్టపడ్డ కార్యకర్తలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు.?"ప్రతి కార్యకర్త గల్లా ఎగురవేసుకొని బ్రతికేలా పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానన్నారు.పార్టీకి-ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్:** ?ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుని స్థాయి నుండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎదిగిన మేడిపల్లి సత్యం, నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం ఒక గొప్ప అవకాశం.?గత డీసీసీ అధ్యక్షుల అనుభవాలు, సలహాలు తీసుకొని ప్రభుత్వానికి, పార్టీకి మధ్య వారధిగా పనిచేయాలని కోరారు.?తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కొండగట్టు వేదికగా చొప్పదండి ప్రజల పక్షాన పోరాడిన విధంగానే, నేడు ఎమ్మెల్యేగా, డీసీసీ అధ్యక్షునిగా ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలను ముందుకు నడిపించాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత డీసీసీ అధ్యక్షుడిపై ఉందన్నారు.?కాంగ్రెస్‌తోనే కార్యకర్తలకు గుర్తింపుప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్: ?కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని, నగర అధ్యక్షుడిగా పనిచేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ అయ్యారని, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన బలుమూరి వెంకట్ ఎమ్మెల్సీ అయ్యారని ఉదాహరించారు.?కార్యకర్త స్థాయి నుంచి ఎదిగిన అంజన్ కుమార్ అర్బన్ డీసీసీ అధ్యక్షులు కావడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.?అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గమనించాలన్నారు.దళిత నాయకుడికి అరుదైన గౌరవంఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ: మేడిపల్లి సత్యం కు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వడంలో తన అన్న పొన్నం ప్రభాకర్ ముందుండి నడిపించారని కృతజ్ఞతలు తెలిపారు.?కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మొదటిసారిగా దళితునిగా ఒక జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమితులవడం గొప్ప విషయం అని, ఇది కార్యకర్తలు చేసుకున్న అదృష్టమని అన్నారు.ఈ సమావేశంలో , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ఎం ఎల్ సి బల్మూరు వెంకట్ , రహమత్ హుస్సేన్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం గారు, డిసిసి అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సిరిసిల్ల జగిత్యాల డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ నందయ్య ఒడితల ప్రణవ్, జువ్వాడి జువ్వాడి నర్సింగా రావు, , కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ,ఎండి తాజ్, సిరాజ్ హుస్సేన్, కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రవణ్ నాయక్, కర్ర సత్య ప్రసన్నారెడ్డి, కర్ర రాజశేఖర్, పురం రాజేశం, పత్తి మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల వెటర్నరీ, సైన్స్ కళాశాల సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల,డిసెంబర్ 05 ప్రజాజ్యోతిః**
కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పీవీ నర్సింహారావు వెటర్నరీ, సైన్స్ కళాశాలను సందర్శించారు. పశు వైద్య సేవలు, ల్యాబ్ సదుపాయాలు, ఆధునిక పరికరాల వినియోగాన్ని సమీక్షించిన ఆయన, విద్యార్థులతో వారి చదువు, ప్రాక్టికల్ ట్రైనింగ్, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. ఫ్యాకల్టీతో మాట్లాడి, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల విస్తరణపై సూచనలు చేశారు. స్థానిక రైతులకు మరింత మెరుగైన వెటర్నరీ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పశుసంవర్ధక రంగం అభివృద్ధి, యువత భవిష్యత్ మా ప్రాధాన్యం అని సంజయ్ పేర్కొన్నారు.




# ప్రభంజనం సృష్టించబోతున్న తుంగుర్ యువ నాయకుడు

**చాప కింద నీరుల పెరుగుతున్న మద్దతు-ఎక్కడికి వెళ్లినా ఎవరి నోటా విన్న ఒకటే మాట యువరైతు విజయం**


**బయటికి రాని యువరైతు మద్దతు దారుల రహస్యం-యువత అంతా ఏకధాటిగా మద్దతు**

**అండర్ గ్రౌండ్ ఆపరేషన్ సర్పంచ్-ఆ యువరైతు విజయం దాదాపు కాయమైనట్టే**










**బీర్ పూర్, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో 17 గ్రామాలలో నామినేషన్ల పర్వం ముగిసిపోయింది. ఈరోజుతో పోటీలో ఉండే వారెవరు నిద్ర చేసుకునే వారు ఎవరు ఎంతమంది పోటీలో ఉంటారనేది తెలియనుంది. ఇప్పటివరకు మండలంలో నూతనంగా ఏర్పడిన చిన్న గ్రామపంచాయతీ గొండుగూడెం సర్పంచ్ స్థానం మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయింది. మిగతా 16 గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. **రసవత్తనంగా మండలంలో మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు–** మండలంలో మేజర్ గ్రామపంచాయతీలలో ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి మేజర్ గ్రామపంచాయతీలైన బీర్ పూర్, తుంగూర్, కోల్వాయి గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు ఎవరికి ఊహకందని విధంగా జరగబోతున్నాయి. **ప్రభంజనం సృష్టించబోతున్న తుంగుర్ యువ రైతు..** మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గ్రామాలలో తుంగుర్ గ్రామం అతిరసవత్తరంగా ఊహకందని విధంగా జరగబోతుంది. తుంగుర్ గ్రామంలో యువరైతు నామినేషన్ వేసినప్పటి నుండి కొందరు యువకుల వెన్నుపోటు రాజకీయాలతో పూర్తి స్తబ్దగా వెనుకబడినట్లు కనిపించినప్పటికీ, అతనికి ఉన్న బలమైన అనుచార గణంతో ఒక బలమైన అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందించి ప్రజలకు సర్పంచ్ గా గెలిస్తే పనులన్నీ చేస్తానని సోషల్ మీడియా ద్వారా విపరీతంగా ప్రచారం చేశారు. ఒక్కసారిగా ఆ యువ రైతుకు చాప కింద నీరులా యువతలో, ప్రజలలో మద్దతు పెరిగిపోయింది. ఎక్కడ చూసినా సానుభూతితో ఒక యువ నాయకుడికి అన్యాయం జరిగిందని వెన్నుపోటు దారులకు తగిన శాస్త్రి చేయాలని యువరైతుగా అందరివాడిలో కలిసి ఉండే అతను ఏకాకిగా ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ ఎవరికీ అంతుపట్టని విధంగా అతని ప్రభంజనం జనంలో కనిపిస్తుందని యువత తెలుపుతున్నారు. **ఎక్కడికి వెళ్లినా ఎవరి నోటా విన్న ఒకటే మాట యువరైతు విజయం:** గ్రామంలో ఎక్కడ కు వెళ్లిన ఎవరి ద్వారా అడిగిన ఒకటే మాట వినబడుతుంది. యువరైతు ను నమ్మించి నట్టేట ముంచిన వెన్నుపోటు దారుల గురించే చర్చ జరుగుతుంది. ఆర్థికంగా బలంగా లేదని అపోహపడి ఆత్రుతగా అవకాశవాదంగా ఎవరి దారి వారు చూసుకున్నారని సర్పంచ్ అభ్యర్థిగా యువరైతే సరైన వాడని ఎవరు ఉన్నా లేకున్నా తమంత తోడుగా ఉంటామని యువకుల మద్దతు విపరీతంగా పెరుగుతుంది. **అండర్ గ్రౌండ్ ఆపరేషన్ సర్పంచ్..** తుంగుర్ గ్రామంలో సర్పంచ్ పోటీదారుగా నిలబడిన యువ రైతుకు తను నమ్ముకున్న వ్యక్తులు మోసం చేసినప్పటికీ తన చిన్ననాటి స్నేహితుల బృందం, యువ అనుచరులు అతని కోసం ఎప్పుడు చూడని కనివిని ఎరగని విధంగా అండర్ గ్రౌండ్ ఆపరేషన్ సర్పంచ్ అనే పేరుతో అతిపెద్ద ప్రణాళికను రచించారని ప్రజలు చర్చించుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు ఈ విధంగా ఇంత బలంగా ప్రణాళికలు రచించడం సర్పంచ్ ఎన్నికలలో ఇదే మొదటిసారి అని చదువుకున్న విద్యావంతులతో కలిసి బలమైన మేనిఫెస్టోను తయారు చేయడం ప్రజలకు వచ్చే నిధుల గురించి వివరించి తెలపడం, ప్రజలకు చేయవలసిన పనులను ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో సాధ్యమయ్యే పనులను సక్రమంగా నిర్వహించే ప్రణాళిక పకడ్బందీగా అమలు చేస్తానని హామీ ఇస్తున్నారు. యువరైతు అనుచరులు అతని మిత్రులు స్నేహితులు అభ్యర్థి ఒంటరివాడు కాదని తమంత తోడుగా ఉన్నామని ఇంతకాలం తాము చదువుకున్న చదువు పొందిన డిగ్రీలు పట్టాల ద్వారా పొందిన జ్ఞానం వృధా కాదని స్నేహితుడి విజయాన్ని కోసం సర్పంచ్ ఆపరేషన్ ప్రణాళికను సక్సెస్ చేయాలని విధివిధానాలను రూపొందించుకొని ఎవరికి వారు వారి లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ నలుగురు అయితే చాలు అనే విధంగా అమలు చేస్తున్నారు. ఏది ఏమైనా అండర్ గ్రౌండ్ ఆపరేషన్ సక్సెస్ అయి యువ నాయకుడు విజయ దుందుభి మోగించడానికి సిద్ధంగా ఉన్నాడని యువకులు తెలుపుతున్నారు. **బయటికి రాని యువరైతు మద్దతు దారుల రహస్యం..యువత అంతా ఏకధాటిగా మద్దతు ..** నామినేషన్ మొదట్లో యువ నాయకుడు ఒంటరివాడని ఏం సాధించలేదని అనుకున్న గ్రామ ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు తన స్నేహితులు సాటి మిత్రులు అనుచరులు యువరైతు విజయం కోసం పంచదిస్తున్న ప్రణాళిక రహస్యం ఏంటని ఎవరికీ అంత పట్టట్లేదని, వారి ప్రణాళికలతో జనాలలో యువ నాయకుడికి యువకుల నుండి ఒక్కొక్కరిగా మద్దతు తెలుపుతూ ఒక్కొక్క చినుకే మహా సముద్రంలో మారినట్టు విజయం ఖాయం అనే స్థాయికి చేరుకున్నట్టు యువకుల అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా నమ్ముకున్న వాళ్ళు వెన్నుపోటు పొడిచిన వెన్నుచూపని వీరుడిలా సర్పంచ్ ఎన్నికలలో పోటీకి నిలబడిన యువ రైతు విజయం సాధిస్తే అది ఒక సంచలనమే ఎవరైతే విజయం దాదాపు కాయమైందని భవిష్యత్తులో మరింత మంది యువకులకు ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని ప్రజలు తెలుపుతున్నారు.

మండలంలోని రాజకీయ విశ్లేషకులు ఈ ఎన్నికలను 'మినీ సంగ్రామం'గా అభివర్ణిస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తుండటంతో, ఓటరు తీర్పు ఎలా ఉండబోతుందనేది మరికొన్ని రోజుల్లో తేలనుంది.

# సూర్య దన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమార్చన



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 05,ప్రజాజ్యోతి :** జగిత్యాల పట్టణం లోని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో 2025 డిసెంబర్ 05 శుక్రవారం రోజున మాతలచే మార్గశిర పాడ్యమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మ వారికి ముడుపు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాతలు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్,మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, శ్రీనిజ,త్రివేణి, కమలి, హర్షిని, రుచిత, నీరజ, ఉషా రాణి, రమ్య, సన్నిహిత అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల రెండో వార్డు హాజీపుర లో కుక్కల బెడద ఉధృతి

**- ప్రజల్లో భయాందోళనలు**

**- నిర్లక్ష్యంగా ఉన్న మున్సిపల్ శాఖ**



**కోరుట్ల డిసెంబర్ 05 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని 2వ వార్డు హాజీపుర లో వీధి కుక్కల బెడద తీవ్రమవుతోంది. గత వారం రోజులుగా కుక్కలు గుంపులుగా తిరుగుతూ పిల్లలు, మహిళలు, వృద్ధులను భయభ్రాంతులకు గురిచేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రివేళ ఇంటి బయటకు రావడం భయంగా మారింది. పగటి సమయంలో కూడా కుక్కల గుంపులు రోడ్లపై తిరుగుతున్న వీడియోలు, ఫోటోలు స్థానికులు సోషల్ మీడి యాలో షేర్ చేస్తూ మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రతి మలుపులో కుక్కల గుంపులు - పాఠశాల వెళ్లే పిల్లల్లో ఆందోళన**

ఉదయం పాఠశాలలకు వెళ్లే చిన్నపిల్లలు వీధుల్లో కుక్కల బెదిరింపులను ఎదుర్కొంటున్నారు.కొంతమంది పిల్లలు కుక్కల భయంతో ఇళ్ల దగ్గరే ఉండిపోవడం, పాఠశాలలకు వెళ్లడానికి కూడా ఇష్టపడకపోవడం తల్లిదండ్రులనుఆందోళనకు గురిచేస్తోంది. సాయంత్రం ట్యూషన్ నుంచి తిరిగే పిల్లలు, ఉద్యోగస్తులు కూడా మార్గాలను మార్చుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడింది.**- వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్న పరిస్థితి** 2వ వార్డు హాజీపుర లో ఉన్న ఎక్కువ కుటుంబాల్లో వృద్ధులు ఇంటి ముందే కూర్చునే అలవాటు ఉంది. కానీ ఇటీవలి రోజులుగా కుక్కలు అకస్మాత్తుగా మొరిగి పరుగెత్తడంతో వృద్ధుల్లో కూడా ఆందోళన పెరిగింది.సాయంత్రం 6 తర్వాత బయటకు రావడం కూడా భయంగా మారింది అని స్థానికులు చెబుతున్నారు.

**ఫిర్యాదులు చేసినా స్పందించని మున్సిపల్ శాఖ**

పలుమార్లు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించినప్పటికీ, అధికారులు సమస్యను తేలికగా తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కుక్కలను పట్టుకునే ప్రత్యేక బృందం లేకపోవడం, శానిటేషన్ సరిగా జరగకపోవడం వల్ల కుక్కల పెరుగుదల వేగంగా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు.ఒక్కోసారి అధికారులు వచ్చి రెండు,మూడు కుక్కలను మాత్రమే పట్టుకుని వెళ్లడం సమస్యను పరిష్కరించలేదని వార్డు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**దాడులు జరిగాకే మేల్కొంటారా?వార్డు ప్రజల ప్రశ్న**

ఇటీవలి రోజుల్లో చిన్నపిల్లలు, మహిళలు కుక్కల వెంటపడటంతో తృటిలో ప్రమాదాలను తప్పించుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయి. అదృష్టవశాత్తూ పెద్ద నష్టాలు జరగలేదు.అయినా కూడా కార్యాచరణలో ఎలాంటి మార్పు లేకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కుక్కలు కొరికిన తర్వాతనే అధికారులు స్పందిస్తారా? అంటూ వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**చెత్త సమస్య వల్లే కుక్కల పెరుగుదల - ప్రజల ఆరోపణ:**

వార్డులో చెత్తను సకాలంలో తీసుకెళ్లకపోవడం, యాదృచ్ఛిక ప్రదేశాల్లో చెత్త పేరుకుపోవడం వల్లనే కుక్కలు ఆ ప్రాంతాలకు చేరుకుంటున్నాయని ప్రజలు అంటున్నారు.చెత్త కుండీలు లేకపోవడం,ఉన్నవాటిలో మూతలు లేకపోవడం,క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోవడం, కుక్కల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణమని స్థానికులు మండిపడుతున్నారు.

**అధికారుల తక్షణ చర్యల కోసం డిమాండ్**

వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ స్పందించిలని వినతి,కుక్కలను పట్టుకునే ప్రత్యేక బృందం వెంటనే పంపాలి,తరచూ చెత్త సేకరణ, శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలి వార్డు ప్రజలు కోరుతున్నారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజల ఆందోళన తప్పదని వార్డు నివాసితులు హెచ్చరిస్తున్నారు.కోరుట్ల పట్టణం 2వ వార్డులో కుక్కల బెడద మున్సిపల్ నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు చెప్తున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సింది.

# కోరుట్లలో సేవా సంకల్పానికి చిరునామా

**- కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ**





**కోరుట్ల, డిసెంబర్ 05 ప్రజాజ్యోతిః**

కోరుట్లలో సామాజిక సేవల పట్ల అంకితభావంతో ముందడుగు వేసే సంస్థల్లో కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. మానవతా విలువలను ప్రోత్సహిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు నిలుపుదల చేసే రక్తదాన సేవల నుండి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం వరకు...అన్నింటిలోనూ ఈ సొసైటీ ముందుంటూ సేవా పతాకాన్ని ఎగురవేస్తోంది.– **రక్తదానంలో ముందువరుసలో సొసైటీః**కోరుట్ల ప్రాంతంలో రక్తం అత్యవసరంగా అవసరమైతే ముందుగా గుర్తుకు వచ్చే పేరు కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీదే. ఎప్పుడైనా, ఎక్కడైనా అత్యవసర రక్తం కావాలంటే సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అమెర్ ఖాన్ స్వయంగా స్పందించి, కొన్ని నిమిషాల్లోనే సొసైటీ వాలంటీర్లను సంఘటితం చేసి రక్తదానం చేయించే విధానం స్థానికులకు విశేష భరోసా కలిగిస్తోంది.వాహన సౌకర్యం లేకపోయినా కూడా, సభ్యులు తమ వాహనాల్లోనే ఆసుపత్రులకు చేరుకుని ప్రాణ రక్షణ సేవలు అందించడం సాధారణమైపోయింది. అనేక సందర్భాల్లో రాత్రి వేళల్లో కూడా సొసైటీ వాలంటీర్లు చేరుకుని రోగుల ప్రాణాలను నిలబెట్టిన ఉదాహరణలతో కోరుట్ల ప్రజలు ఈ సంస్థను ప్రాణదాతల సైన్యం గా పొగిడుతున్నారు.– **రక్తదాతలకు అవార్డులతో ప్రోత్సాహంః**సంస్థ కేవలం రక్తదానం చేయడం మాత్రమే కాదు, సత్కారాలు, అవార్డులు, గుర్తింపులతో యువతను రక్తదానానికి ప్రోత్సహించే మహత్తర కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తోంది. ఒకే సారి కాదు%ఔ% నిరంతరంగా రక్తదానం చేసే వాలంటీర్లకు ప్రత్యేక సన్మానాలు చేసి, వారిలో సేవాభావం పెంపొందించే విధంగా సొసైటీ విశేష కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ఈ అవార్డులు పొందిన అనేక మంది యువకులు సొసైటీ



కార్యకలాపాల్లో భాగమై మరికొంతమందిని రక్తదాన దిశగా నడిపించడం గర్వకారణం.– **నిరుపేద అమ్మాయిల పెండ్లిలకు సొసైటీ అండః**సొసైటీ సేవలు కేవలం అత్యవసర వైద్య రంగానికే పరిమితం కాదు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో పెండ్లిలు జరుపుకోవడం ఎంత కష్టమో తెలిసిందే. ఈ బాధను అర్థం చేసుకున్న సోషల్ సర్వీస్ సొసైటీ నిరుపేద అమ్మాయిల వివాహాల కోసం వంటసామాను, అవసరమైన గృహోపకరణాలను పంపిణీ చేస్తూ వారికి నిలువుటద్దంలా నిలుస్తోంది.అవసరమైన వస్తువులను అందజేసి, కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించే ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. పెండ్లి రోజు నవ్వులు పూయించే ఈ సొసైటీ సేవలు అనేక కుటుంబాల ఆశీర్వాదాలను పొందుతున్నాయి.– **సామాజిక సేవల దిశగా ఆదర్శంః**రక్తదానం, వైద్య సహాయం, వివాహ సహాయం మాత్రమే కాకుండా%ఔ%అనాథులకు ఆహారం,విద్యార్థులకు నోట్బుక్స్,వృద్ధులకు మందులు సేవా కార్యక్రమాల్లో వాలంటీర్ల భాగస్వామ్యం ఇలా అనేక రంగాల్లో ఈ సొసైటీ తన సేవా ఛాయలను విస్తరిస్తోంది. వందలాది మంది సభ్యులతో, చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఈ సంస్థ కోరుట్ల ప్రాంతానికి సేవాభావం ఎలా ఉండాలో చూపిస్తున్న ప్రత్యక్ష ఉదాహరణ.మతాలకు అతీతంగా శుద్ధమైన సేవాభావంతో ముందుకు సాగే కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ, ముఖ్యంగా అమెర్ ఖాన్ నాయకత్వంలో, రక్తదాన సేవలు నుండి సామాజిక సహాయం వరకు అనేక విధాలుగా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించింది.మన సమాజంలో ఇలాంటి సేవా సంస్థలు పెరిగితే ఎవరూ ఒంటరుగా ఉండరనే నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తోంది.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులు

## బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టు



**నర్సంపేట డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

నర్సంపేట సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ పర్యటన సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (%దీ=ూం% ) విద్యార్థి నాయకుల అక్రమ అరెస్ట్.ప్రశ్నిస్తున్న విద్యార్థుల నాయకుల పైన అర్ధరాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ఇదేనా ప్రజా పాలన అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ సధిరం వినయ్ భాస్కర్, పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్,నల్ల రవీందర్ తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకు ఇంత భయం,ఇచ్చిన హామీలు నెరవేర్చుమని కోరితే.. అక్రమంగా అరెస్టు చేయడమేంటి అని ప్రశ్నించారు.6 గ్యారెంటీలు హామీ అమలు చేయాలని.. లేనిపక్షంలో రానున్న రోజుల్లో విద్యార్థులు నిరుద్యోగులతో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియజేశారు.కేసిఆర్ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే శంకుస్థాపనలు ప్రారంబొత్సవలు చేస్తున్నారు అవి.తప్ప కొత్తగా నర్సంపేట నియోజకవర్గానికి మిరు ఇచ్చిన నిధులు ఎమిలేవు అని అన్నారు.మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలొని పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతిష్టాత్మకమైన మెడికల్ కాలేజీ తొ పాటు నర్సింగ్ కాలేజీ సైనిక్ స్కూల్ అన్ని మండల కేంద్రాల్లోఎస్ సీ, బీసీ, ఎస్ టీ మైనారిటీ గురుకుల పాఠశాలలు కళాశాలలు నర్సంపేట పట్టణంలో అన్ని వర్గాల విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు తిసుకొని వచ్చి ఈరోజు నర్సంపేట నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తిర్చిదిద్దినటువంటి ఘనత మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డిది అని అన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై అసభ్య వ్యాఖ్యలపై ఆగ్రహం

**- క్షమాపణ చెప్పాలని కోరుట్ల జనసేన పార్టీ డిమాండ్**



**కోరుట్ల, డిసెంబర్ 05 ప్రజాజ్యోతిః**

తెలంగాణలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై ఇటీవల ప్రతిపక్షం, అధికార పక్షానికి చెందిన కొంతమంది నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. నాయకుల స్థాయికి తగ్గట్టుగా విమర్శలు చేయకుండా, వ్యక్తిత్వాన్ని దూషించే రీతిలో మాట్లాడడం తీవ్రంగా ఖండనీయమని కోరుట్ల నియోజకవర్గ జనసేన నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వోద్నాల రామారావు మాట్లాడుతూ రాజకీయ భేదాలు ఉన్నా వ్యక్తిగత స్థాయికి దిగజారటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. పవన్ కళ్యాణ్ ని కించపరిచే విధంగా మాట్లాడిన నాయకులు బే షరతుగా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి అని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కోరుట్లలో నిర్వహించిన సమావేశంలో జనసేన నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. నాయకులు ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం రాజకీయ సంస్కృతికి నష్టం కలిగించే చర్యగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో,చిలివేరి సాయి కృష్ణ, మాసం విజయ్ కుమార్, దాసోహం అనిల్, రాజేందర్, శశి తదితరులు పాల్గొన్నారు.

# ట్రెంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి అంజాద్ ఖాన్ రాజీనామా

**చెన్నారావుపేట తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ నిర్ణయం.!**

**చెన్నారావుపేట డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి) :**చెన్నారావుపేట మండలం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అంజాద్ ఖాన్, తాను ప్రస్తుతం నిర్వహిస్తున్న ట్రెంగా (తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు పేర్కొంటూ, అంజాద్ ఖాన్ తన రాజీనామా లేఖను వరంగల్ జిల్లా ట్రెంగా అధ్యక్షుడికి సమర్పించినట్టు తెలిపారు.

# సాయిధ దళాల పతాక దినోత్సవం 2025 వేడుకలు

**హనుమకొండ డిసెంబర్ 5(ప్రజాజ్యోతి):**



హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను శుక్రవారం ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి సత్య శ్రీ, కార్యాలయ ఉద్యోగులు, ఎన్సిసి కెడెట్లు శుక్రవారం కలిశారు. ఎన్సిసి క్యాడేట్స్ ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు అంకితమైన సైనికుల కుటుంబాల సహాయానికి ఈసారి ఎక్కువ మొత్తంలో విరాళాలు సేకరించి సహకరించాలని, శత్రు దేశాల నుండి మన దేశాన్ని రక్షిస్తున్నటువంటి మనసైనికులకు ఎంత విరాళాలు ఇచ్చిన తక్కువేననిపేర్కొన్నారు.తర్వాత ఎన్ సి సీ కేడేట్లు ఐదు జట్లుగా విడిపోయి పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, జన సందోహ మార్గాల్లో వ్యాపార సంస్థలలో దుకాణాలలో ప్రయాణికులకు విరివిగా స్టిక్కర్లను చొక్కాలకు అతికించి విరాళాలు సేకరించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎస్ సత్య శ్రీ, కార్యాలయ సిబ్బంది మాజీ సైనికులు పాల్గొన్నారు.

# మితిమీరుతున్న "మైక్రో" ఆగడాలు

## - అధిక వడ్డీలతో నడ్డి విరుస్తున్న ఫైనాన్స్ కంపెనీలు

- వాయిదా చెల్లించాలంటూ వేధింపులు
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న రుణగ్రస్తులు
- నిబంధనలకు విరుద్ధంగా ఫైనాన్స్ ల నిర్వహణ
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మైక్రో ఫైనాన్స్ లు
- పచ్చని కాపురాల్లో " మైక్రో " చిచ్చు




**హుజూరాబాద్, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి :** అప్పుచేసి పప్పుకూడు తినవద్దని పెద్దలు చెప్పినప్పటికీ నేటి ఆధునిక కాలంలో అప్పు చెయ్యందే బ్రతుకు బండి సాగే పరిస్థితులు లేకపోవడంతో తప్పు అని తెలిసిన తప్పక అప్పుచేసి అవసరాలను తీర్చుకోక తప్పడం లేదు. పేద, మధ్యతరగతి ప్రజలని టార్గెట్ చేసి మైక్రో ఫైనాన్స్ ల పేరుతో రుణాలు ఇస్తూ వారం, నెల వాయిదాల ప్రకారం వసూలు చేసే కంపెనీలు కోకొల్లలుగా పుట్టుకొచ్చాయి. పేదవారి అవసరాలను ఆసరాగా చేసుకున్న మైక్రో ఫైనాన్స్ (ఎంఎఫ్ఐ) (మైక్రోఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్) కంపెనీలు కొంతమంది (సుమారు 10 నుండి 15 మంది) మహిళలను కలుపుకొని గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒక్కో మహిళకు సుమారు 30 నుండి 50 వేల రూపాయల వరకు రుణాలు ఇస్తూ వడ్డీ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపే వాయిదాలు వసూలు చేయాలని ఆర్.బి.ఐ నిబంధనలు ఉన్నప్పటికీ ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు రుణగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 10 నుండి 15 మంది మహిళలతో గ్రూపుగా ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వడంతో ఒక్క మహిళ వాయిదా చెల్లించకపోయిన మిగిలిన మహిళలు అప్పు చెల్లించని వారిపై ఒత్తిడి తెచ్చి మరి వాయిదా చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ మైక్రో ఫైనాన్స్లను గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు(2010 అక్టోబర్ 16న) నిషేధం విధించిన విషయం తెలిసిందే. గత మూడుసంవత్సరాల క్రితం నుండి తెలంగాణలో మళ్లీ మైక్రో భూతం జడలు విప్పుతుంది. పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకున్న మైక్రో ఫైనాన్స్ లు అప్పుల ఊబిలో నెట్టేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా 18 మైక్రో ఫైనాన్స్ లు ఉండగా అనధికారికంగా వందల సంఖ్యలో ఫైనాన్స్ లు కొనసాగుతున్నాయి. ఒకటి రెండు మైక్రో ఫైనాన్స్ లు తప్ప మిగతా ఫైనాన్స్ లన్ని ఆర్.బి.ఐ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తూ సామాన్య ప్రజలను ఆర్థికంగా అణగదొక్కుతు న్నాయి.

### అధిక వడ్డీలతో నడ్డి విరుస్తున్న ఫైనాన్స్ కంపెనీలు

అసలే బ్రతుకు బండి సాగక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలపై మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలు రోజురోజుకీ మితిమీరిపోతున్నాయి. అప్పుల ఊబి నుంచి గట్టెక్కే పరిస్థితులు లేక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలపై మైక్రో ఫైనాన్స్ ల వాయిదాలు మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా మారుతున్నాయి. ఇచ్చే రుణం గోరంతా అయితే వడ్డీలు, వాయిదాల పేరుతో వసూలు చేసే వడ్డీ కొండంత. ఆర్బీఐ నిబంధన ప్రకారం ఒక్కో కుటుంబానికి అన్ని రుణాల ఈఎంఐ (ఈక్వాటెడ్ మంత్లీ ఇన్స్టాల్మెంట్)లు కలిపి నెల ఆదాయంలో 50 శాతం మించకూడదని ఆర్బీఐ నిబంధన ఉన్నప్పటికీ మైక్రోఫైనాన్సులు వాటిని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఒక్కో వ్యక్తికి నాలుగు నుండి ఐదు రుణాలు ఇస్తుండడంతో వాయిదాలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం అధిక వడ్డీ, రహస్య చార్జీలు ఉండకూడదని నిబంధన ఉన్నప్పటికీ లోను ఇచ్చే సమయంలోనే ఇన్సూరెన్స్, డాక్యుమెంటేషన్ చార్జీల పేరుతో సుమారు నాలుగువేల నుండి 5000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా రుణాలు ఇప్పించేందుకు ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని పేద ప్రజలకు వల వేస్తున్నారు. ఏజెంట్ లు సైతం రుణగ్రస్తుల నుండి 500 నుండి 1500 వరకు వసూలు చేస్తున్నారు. మైక్రో ఫైనాన్స్ లను ఉచ్చులో పడవద్దని ఇటీవల సైదాపూర్ మండలంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. మైక్రో ఫైనాన్స్ వల్ల జరిగే ఇబ్బందులను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### మైక్రో ఫైనాన్స్ ల వల్ల సిబిల్ ఎఫెక్ట్

మైక్రో ఫైనాన్స్ కంపెనీలలో రుణాలు పొందిన వారి సిబిల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్) ఎఫెక్ట్ కావడంతో ప్రభుత్వ పథకాలతోపాటు, ప్రైవేట్ కంపెనీలలో అనర్హులుగా మారుతున్నారు. కొన్ని మైక్రో ఫైనాన్స్ కంపెనీలలో సరిపడా సిబ్బంది లేక నాలుగు ఐదు నెలలకు ఒకసారి వసూలు చేస్తుండడంతో సిబిల్ ఎఫెక్ట్ అవుతుండడంతో వేరే కంపెనీలో రుణాలకు దరఖాస్తు చేసుకుంటే సిబిల్ లేని కారణంగా లోను తిరస్కరిస్తున్నారు. అంతేకాకుండా భార్యాభర్తలను ఇద్దరిని దరఖాస్తుదారు, సహ దరఖాస్తుదారు గా ఏర్పాటు చేయడంతో కుటుంబానికి సంబంధించిన సిబిల్ కోల్పోవడంతో ఎక్కడ రుణాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### వాయిదాలు చెల్లించకుంటే వేధింపులు

రుణగ్రస్తులు సరియైన సమయంలో వాయిదా చెల్లించకుంటే వారిని అవమానపరిచే విధంగా మాట్లాడుతూ వారిని వేధింపులకు గురిచేస్తున్నారు. మనోవేదనకు గురై కొంతమంది రుణగ్రస్తులు ఆత్మహత్యలు పాల్పడుతున్న సంఘటనలు సైతం ఉన్నాయి. అంతేకాకుండా గ్రూపులోని మిగతా మహిళలతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రికవరీ ఏజెంట్ల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. అదే జిల్లాకు చెందిన ధర్మసాగర్ మండలంలో ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిసింది. ఈ మైక్రో ఫైనాన్స్ మాఫియా పై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. ఆర్బీఐ నిబంధన ప్రకారం అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారు మూడు నెలల వరకు మారిటోరియం పెట్టుకునే వెసులుబాటు అవకాశం ఉన్నప్పటికీ మైక్రోఫైనాన్సులు మారిటోరియం కల్పించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.



### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మైక్రో ఫైనాన్స్లు

ఆర్బీఐ నిబంధనల ప్రకారం 18 మైక్రో ఫైనాన్స్ లు ఉండగా అనధికారికంగా వందల సంఖ్యలో ఫైనాన్స్ కంపెనీ పుట్టుకొస్తున్నాయి. మైక్రో ఫైనాన్స్ లను ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యక్తులు మైక్రోఫైనాన్స్ ల తరహాలో వారం, నెల వాయిదాల పేరుతో అప్పులు ఇస్తున్నారు. అంతేకాకుండా ఆర్బీఐ నిబంధనలు ఏ ఒక్క మైక్రో ఫైనాన్స్ అయితే పూర్తిస్థాయిలో పాటించడం లేదు.

### పచ్చని కాపురాల్లో " మైక్రో "చిచ్చు

మైక్రో ఫైనాన్స్ లో పనిచేసే రికవరీ ఏజెంట్లు వేళా పాల లేకుండా మహిళలకు ఫోన్లు చేస్తుండడంతో భార్యాభర్తల మధ్యలో అనుమానాలు కలిగి గొడవలు జరుగుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. నేరుగా వచ్చి వాయిదాలు తీసుకోవాల్సిన రికవరీ ఏజెంట్లు మహిళలకు ఫోన్ చేయడం వల్ల కుటుంబాల్లో గొడవలు జరుగుతున్నాయి. అంతేకాకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఇండ్ల వద్దకు వెళ్లి వేధింపులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా ఐదు నుండి పది మంది మహిళలు గ్రూప్ గా ఏర్పాటు చేసి ఉండడంతో ఏ ఒక్క మహిళ వాయిదా చెల్లించకపోయిన మిగతా మహిళలు మహిళ ఇంటి వద్ద గొడవకు దిగుతున్నారు. మహిళల మధ్య గొడవలతో పాటు దాడులు సైతం జరుగుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

### ఉద్యోగం మానేసిన వాయిదాలు వసూళ్ళు

ఉద్యోగ మానేసి నోటీస్ పీరియడ్ లో ఉన్న రికవరీ ఏజెంట్లు వినియోగదారుల నుండి వాయిదాలు వసూలు చేసి కంపెనీకి చెల్లించకుండా పారిపోయిన సంఘటనలు సైతం ఉన్నాయి. జమ్మికుంట మండలం లోని మూడు గ్రామాల్లో, వీణవంక మండలంలోని ఒక మూడు గ్రామాల్లో ఉద్యోగం మానేసిన రికవరీ ఏజెంట్లు వినియోగదారుల నుండి వాయిదాలు వసూలు చేసి పారిపోయినట్లు తెలిసింది. అంతేకాకుండా మైక్రో ఫైనాన్స్ వేధింపులు భరించలేక ఒకేసారి లోన్ అమౌంట్ చెల్లించి క్లోజ్ చేసుకునేందుకు వెళ్లిన వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని రికవరీ ఏజెంట్లు వాడుకుంటున్నారు. ఇటీవల కనుకుల గిద్ద గ్రామానికి చెందిన ఓ మహిళ లోన్ క్లోజ్ చేసి డబ్బులను చెల్లించినప్పటికీ లోన్ చెల్లించాలని ఆ మహిళకు సదరు కంపెనీ నుండి ఫోన్ రావడంతో ఖంగు తిన్నారు. వెంటనే కార్యాలయంలో సంప్రదించగా తమకు ఎలాంటి డబ్బులు చెల్లించలేదని చెప్పడంతో ఆ మహిళ తన వద్ద ఉన్న ఫోన్ పే స్క్రీన్ షాట్ ని చూపించడంతో సదరు రికవరీ ఏజెంట్ డబ్బులు వాడుకున్నాడని తెలిసి వెంటనే ఆ సంస్థ రికవరీ ఏజెంట్ వద్ద నుండి డబ్బులు తీసుకొని లోన్ క్లోజ్ చేశారు. ఇలాంటి సంఘ టనలు ఇంకా ఎన్నో జరుగుతు న్నాయి. అంతే కాకుండా ఎన్ఓసి ఇవ్వాలని కోరిన వినియో గదారులను కార్యాలయం చుట్టూ తిప్పుకుం టున్నారు కానీ ఎన్వోసీ మాత్రం ఇవ్వడం లేదు.

### నిబంధనకు విధంగా నడుస్తున్న మైక్రో ఫైనాన్స్ లపై చర్యలు తీసుకోవాలి

**కొలుగూరి సూర్య కిరణ్,**

**ఏఐ ఎస్బి రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ నెంబర్**



నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందా మైక్రో ఫైనాన్స్ కంపెనీలపై అధికారులు చర్యలు చేపట్టాలి. మైక్రో ఫైనాన్సల సామాన్య మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటు న్నారు. ఒక్కో కంపెనీ ఒక్కో నిబంధనలను పెట్టుకొని వారి ఇష్టానుసారంగా వడ్డీలను వసూలు చేసున్నారు. ప్రజలను అవమానపరిచే విధంగా మాట్లాడడంతో పాటు బెదిరింపులకు పాల్పడడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆర్బీఐ నిబంధనలు ఏ ఒక్క కంపెనీ పాటించడం లేదు.

### మైక్రో ఫైనాన్స్లో ఉచ్చులో పడవద్దు

**యేముల పుష్పలత, కాంగ్రెస్ మహిళ పట్టణ అధ్యక్షురాలు**



పేద, మధ్యతరగతి మహిళలు మైక్రో ఫైనాన్స్ ల ఉచ్చులో పడవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా పావుల వడ్డీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు. ప్రభుత్వం అందజేసే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. మైక్రో ఫైనాన్స్ ల ఊబిలో పడవద్దు. మైక్రో ఫైనాన్స్ ల వల్ల అధిక వడ్డీలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.